# ॥ శ్రీమద్భగవద్గీత శుద్ధ ఉచ్చారణ మార్గదర్శిక - స్థాయి 3 ॥

## విశిష్ట స్వరములు మరియు వాటి మాత్రలు / చిహ్నములు

- సంస్కృత స్వరములయిన 'ఋ' (ऋ) మరియు ౠ (ॠ) లు ఉచ్చారణ సమయములో వ్యంజనములుగా అనిపిచ్చినప్పటికి వాస్తవముగా అవి వ్యంజనములు కావు. వీటి మాత్రలు సంస్కృతములో వరుసగా ృ మరియు ౄ . వీటిలో ప్రధమము హ్రస్వము మరియు ద్వితీయము దీర్ఘము.

## సంస్కృతములో వర్ణముల కలయిక అయినపుడు రేఫ యొక్క ('ర' కారము యొక్క) చిహ్నము పదములో దాని స్థానమును బట్టి వేరు వేరుగా ఉండును -

'ర్' వర్ణము యొక్క సంబంధము మరియొక వర్ణముతో కలసినపుడు రెండు విధములుగా ఉండును. కలయిక అయినపుడు అది మొదటి అక్షరమయితే రెండవఅక్షరము మీద సంస్కృతములో ఈ విధముగా ◌ॅ వ్రాయబడును. ఉదా: కర్మ(कर्म). అదే ద్వితీయాక్షరము అయితే అక్షరము క్రింద ◌్ర - లాగా వ్రాయబడును. ఉదా: క్ర (क्र) లేక ష్ట్ర (ष्ट्र)

# సంయుక్త వర్ణము వ్రాయు మరియు చదవు పద్ధతి –

సంయుక్త వర్ణములు దేవనాగరి లిపిలో రెండు పద్ధతులలో వ్రాయబడతాయి

- మొదటి పద్ధతిలో మొదటి వ్యంజనమును పైనవ్రాసి వరుసగా దాని క్రిందనే రెండవ వ్యంజమును కలుపుతారు. ఉదా. – ఉద్భవ (उद्भव)
- రెండవ పద్ధతిలో వ్యంజనములను వరుసక్రమములో ఎలాగ ఉన్నాయో అలాగే వ్రాస్తారు.ఉదా: ఉద్ భవ . ఈ రెండు పద్ధతులలోను ఉచ్చారణ సమయంలో మొదటి వర్ణము ఏదైతే ఉందో అది మొదట , తదితర వర్ణములు తరువాత వరుసగా ఉచ్చారణ చేయబడతాయి. ఉదా. – ఉద్భవ



గీతా పరివార్ వారి సాహిత్యమును అన్య స్థానములో ఉపయోగించుటకు పూర్వానుమతి తప్పనిసరిగా ఉండవలెను.

# సంధి - నియమములు

రెండు వర్ణములు ఏకకాలంలో వచ్చినట్లయితే సంధి జరుగుతుంది. ఒకవేళ ఏకకాలంలో వచ్చిన వర్ణము, స్వరము అయినట్లయితే ఆ సంధి స్వర సంధి, ఏదైనా ఒక వ్యంజనము వచ్చినట్లయితే వ్యంజన సంధి, అనుస్వారము యొక్క స్థానము లో పరివర్తన వచ్చినట్లయితే అనుస్వార సంధి మరియు విసర్గ యొక్క స్థానము లో పరివర్తన వచ్చినట్లయితే విసర్గ సంధి అంటాము. సంధి జరిగినప్పుడు ఏకకాలంలో వచ్చిన వర్ణములలో, ఒకవర్ణములోగాని లేక చాలాసార్లు ఉభయ వర్ణములలో గాని పరివర్తన వస్తుంది. ఆ పరివర్తన ఏమిటో, ఎలా జరుగుతుందో మనము ఈ క్రింది నియమాల ద్వారా తెలుసుకుందాము.

## స్వర లేక అచ్చు సంధి –

స్వర సంధి రెండు స్వరముల మధ్య అవుతుంది. వీటిలో స్వర పరివర్తన జరుగు తున్నందు వలన వీటిని స్వర సంధి అంటారు. స్వర సంధి అనేక రకములు -

### 1. సవర్ణ దీర్ఘసంధి – అకః సవర్ణే దీర్ఘః

రెండు సజాతీయ స్వరములు కలిసినప్పుడు ఆరెండు స్వరముల స్థానములలో ఆ సజాతీయ **దీర్ఘ స్వరము** వచ్చును.

| కలిసే రెండు స్వరములు | | రెండింటి స్థానములో వచ్చే దీర్ఘ స్వరాదేశము | ఉదాహరణము |
|---|---|---|---|
| అ/ఆ | అ/ఆ | ఆ | భయ్+**అ**+**అ**భయే=భ**యా**భయే (18/30) |
| ఇ/ఈ | ఇ+ఈ | ఈ | భ్రమత్+**ఇ**+**ఇ**వ =భ్రమ**తీ**వ (1/30) |
| ఉ/ఊ | ఉ+ఊ | ఊ | తేష్+**ఉ**+**ఉ**పజాయతే = తే**షూ**పజాయతే (2/62) |
| ఋ/ౠ | ఋ+ౠ | ౠ | పిత్+**ఋ**+**ఋ**ణం = పి**త్ౠ**ణం<br>గీత లో ఈసంధి ఉపయోగము అవ్వలేదు. |

### 2. గుణసంధి – అదేఙ్ గుణః

సంధి అయ్యే వర్ణములలో ప్రథమ వర్ణము **'అ'** లేక **'ఆ'** అయ్యి, ద్వితీయ వర్ణము **'ఇ', 'ఉ', 'ఋ'** లేక **'ఌ'** లో ఏదో ఒకటి అయ్యి ఉంటే, ఆ రెండిటి స్థానములో క్రమముగా **'ఏ', 'ఓ', 'అర్'** మరియు **'ల్'** లు వస్తాయి.

| కలిసే రెండు స్వరములు | | రెండిటి స్థానములోజరిగే గుణాదేశము | ఉదాహరణము |
|---|---|---|---|
| అ/ఆ | ఇ/ఈ | ఏ | విగత్+**అ**+**ఇ**చ్చా= విగ**తే**చ్చా (5/28) |
| | ఉ/ఊ | ఓ | పుర్+**ఆ**+**ఉ**వాచ =పు**రో**వాచ (3/10) |
| | ఋ/ౠ | అర్ | మహ్+**ఆ**+**ఋ**షీణామ్ = మ**హర్షీ**ణామ్ (10/2) |
| | ఌ | అల్ | తవ్+**అ**+**ఌ**కారః: = త**వల్** కారః<br>గీతలో ఈ సంధి ప్రయోగము అవలేదు |


గీతా పరివార్ వారి సాహిత్యమును అన్య స్థానములో ఉపయోగించుటకు పూర్వానుమతి తప్పనిసరిగా ఉండవలెను.

## 3. యణ సంధి – ఇకో యణచి

సంధి అయ్యే స్వరములలో మొదటి స్వరము **'ఇ, 'ఉ', 'ఋ'** లేక **'ఌ'** హ్రస్వము లేక దీర్ఘముగా ఉండి, ద్వితీయ స్వరము విజాతీయముగా ఉన్నట్లయితే మొదటి స్వర స్థానములో క్రమముగా **'య్', 'వ్', 'ర్'** మరియు **'ల్'** లను వ్యంజనములు ఆదేశముగా వచ్చి రెండవస్వరముతో కలిసి పోతాయి.

| కలిసిన వర్ణములలో మొదటి వర్ణము | కలిసిన వర్ణములలో ద్వితీయ వర్ణము | ఏకత్రమైన సముదాయములో మొదటి స్థానము మీద వచ్చుయణాదేశము | ఉదాహరణము |
|---|---|---|---|
| ఇ/ఈ | మిగతా ఏ అన్య స్వరమయినా | య్ | కర్మణ్+ఇ+ఏవ = కర్మణ్యేవ (2/47) |
| ఉ/ఊ | | వ్ | త్+ఉ+ఏవాహమ్=త్వేవాహమ్ (2/12) |
| ఋ/ౠ | | ర్ | జాగ్+ఋ+అతి = జాగ్రతి (2/69) |
| ఌ | | ల్ | ఌ+ఆకృతి = లాకృతి<br>గీత లో ఈ సంధి ప్రయోగము ఎక్కడా అవలేదు. |

## 4. వృద్ధి సంధి – వృద్ధిరాదైచ్

సంధి జరిగే వర్ణములలో ప్రధమ వర్ణము **'అ'** లేదా **'ఆ'** గాని ఉండి,, ద్వితీయ వర్ణము **'ఏ'** లేదా **'ఐ'** లేక **'ఓ'** లేదా **'ఔ'** గా ఉన్నచో, ఆ రెండు వర్ణముల స్థానములో క్రమముగా **'ఐ'**మరియు **'ఔ'** ఆదేశముగా వచ్చును.

| కలిసిన వర్ణములలో మొదటి వర్ణము | కలిసిన వర్ణములలో ద్వితీయ వర్ణము | సంధి అయిన రెండువర్ణముల స్థానములో వచ్చు వృద్ధి –ఆదేశము | ఉదాహరణము |
|---|---|---|---|
| అ/ఆ | ఏ/ఐ | ఐ | సహస్+ఆ+ఏవ = సహసైవ(1/13) |
| | ఓ/ఔ | ఔ | ఉత్తమ్+అ+ఓజాః = ఉత్తమౌజాః (1/13) |

## 5. అయాది సంధి – ఏచోఽయవాయావః

సంధి జరగబోయే వర్ణములలో ప్రధమ వర్ణము **'ఏ', 'ఐ', 'ఓ'** లేక **'ఔ'** అయి, రెండవ వర్ణము ఎటువంటి స్వరమయినను, మొదటి వర్ణపు స్థానములో క్రమముగా **'అయ్', 'ఆయ్', అవ్',** లేక **'ఆవ్'** ఆదేశముగా వచ్చి రెండవ స్వరముతో కలియును..

| ఏకత్రమయి వచ్చే వర్ణములలో ప్రధమ వర్ణము | ఏకత్రమయి వచ్చే వర్ణములలో ద్వితీయ వర్ణము | మొదటి స్వర స్థానము మీద జరిగే అయాది-ఆదేశము | ఉదాహరణము |
|---|---|---|---|
| ఏ | ఎటువంటి స్వరమయినను | అయ్ | రాజర్ష్+ఏ+అః = రాజర్షయః (4/2) |
| ఐ | | ఆయ్ | న్+ఐ+అకాః = నాయకాః (1/7) |
| ఓ | | అవ్ | మన్+ఓ+ఏ= మనవే (4/1) |
| ఔ | | ఆవ్ | ద్వ్+ఔ+ఇమౌ =ద్వావిమౌ (15/16) |


గీతా పరివార్ వారి సాహిత్యమును అన్య స్థానములో ఉపయోగించుటకు పూర్వానుమతి తప్పనిసరిగా ఉండవలెను.

## 6. పూర్వరూప సంధి – ఏఙః పదాన్తాదతి

సంధి అయ్యే వర్ణములలో ప్రథమ వర్ణము **'ఏ'**, లేక **' ఓ'** గా ఉండి, ద్వితీయ వర్ణము **'అ'** గా ఉంటే ఆ రెండు వర్ణముల స్థానములు క్రమముగా **'ఏ'** మరియు **' ఓ'** గా మారతాయి. లోపించిన 'అ' ను అర్థము చేసుకొనుటకు గాను' ఽ (అవగ్రహ) అను గుర్తును చూపించడమవుతుంది.

| ఏకత్రమయి వచ్చే వర్ణములలో ప్రథమ వర్ణము | ఏకత్రమయి వచ్చే వర్ణములలో ద్వితీయ వర్ణము | రెండు వర్ణముల యొక్క స్థానములో వచ్చు పూర్వరూప - ఆదేశము | ఉదాహరణము |
|---|---|---|---|
| ఏ | అ | ఏఽ | త్+ఏ+అభిహితా =తేఽభిహితా (2/39) |
| ఓ | అ | ఓఽ | దృష్ట్+ఓ+అన్తః: = దృష్టోఽన్తః (2/16) |

# సామాన్య శబ్దావళి

- **వర్ణమాల –**

**స్వరములు** - అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఎ, ఏ, ఐ ,ఒ, ఓ, ఔ

**హల్లులు(వ్యంజనములు)-**

- **కంఠ్యములు** - క ఖ గ ఘ ఙ
- **తాలవ్యములు** - చ ఛ జ ఝ ఞ
- **మూర్ధన్యములు** - ట ఠ డ ఢ ణ
- **దంత్యములు.** - త థ ద ధ న
- **ఓష్ఠ్యములు.** - ప ఫ బ భ మ

- **అంతఃస్థములు –** వీటి ఉచ్చారణలో గాలి నోటి ద్వారాబయటకు వెళ్ళకుండా నోటి లోపలే ఉండి పోతుంది. అందువలన ఇవి అంతఃస్థ వర్ణములు . 'య్', 'వ్', 'ర్', 'ల్' – ఇవి అంతఃస్థ వర్ణములు
- **ఊష్మములు-** వీటి ఉచ్చారణవలన నోటి నుండి ఊష్మముబయటకు వెలువడును. ఊది పలుకబడుటచే వీటికీ పేరు వచ్చినది. 'శ్', 'ష్', 'స్', 'హ్' లు ఊష్మ వర్ణములు.
- **మృదువ్యంజనములు** – ఐదు వ్యంజన వర్గముల యొక్క మూడు, నాలుగు, ఐదు ('గ్', 'ఘ్', 'ఙ్', 'జ్', 'ఝ్', 'ఞ్', 'డ్', 'ఢ్', 'ణ్', 'ద్', 'ధ్', 'న్', 'బ్', 'భ్', 'మ్') వర్ణములు, అంతఃస్థ ('య్', 'ర్', 'ల్', 'వ్') వర్ణములు మరియు 'హ్' వర్ణము, మృదువ్యంజన పరిభాషలోనికి వస్తాయి.
- **కఠోర వ్యంజనములు –** ఐదు వ్యంజన వర్గములయొక్క మొదటి, రెండవ వర్ణములు ('క్', 'ఖ్', 'చ్', 'ఛ్', 'ట్', 'ఠ్', 'త్', 'థ్', 'ప్', 'ఫ్') మరియు 'శ్', 'ష్', 'స్' లు కఠోర వ్యంజనములు.
- **అల్ప ప్రాణ వ్యంజనములు-** ఎటువంటి వ్యంజన ఉచ్చారణకు తక్కువ సమయము పడుతుందో మరియు ఉచ్చారణ సమయమున నోటి ద్వారా స్వల్ప వాయువు మాత్రమే బయటకు వస్తుందో, వాటిని అల్పప్రాణ వ్యంజనములు అందురు. అవి- 'క', 'గ', 'ఙ', 'చ', 'జ', 'ఞ', 'ట', 'డ', 'ణ', 'త', 'ద', 'న', 'ప', 'బ', 'మ', 'య', 'ర', 'ల' , 'వ'
- **మహాప్రాణ వ్యంజనములు** - ఈ వ్యంజనముల ఉచ్చారణకు అధికప్రయత్నము చేయవలసివస్తుంది మరియు ఉచ్చారణసమయమున నోటినుంచి ఎక్కువగాలి బయటకు వస్తుంది. అటువంటి వ్యంజనములను మహాప్రాణ వ్యంజనములు అని అంటారు. అవి- ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ, శ, ష, స, హ
- **జింహామూలీయ వ్యంజనములు–** 'క ' మరియు 'ఖ' కు ముందు ఉన్న అర్థ - విసర్గ జింహామూలీయముగా(ఖ*) చెప్పబడుతుంది. దీని ఉచ్చారణ 'ఖ' లాగా చేయబడుతుంది.
- **ఉపధ్మానీయ వ్యంజనములు –** 'ప' మరియు 'ఫ' కు ముందు ఉన్న అర్థ - విసర్గ ఉపధ్మానీయముగా(ఫ*) పిలవ బడుతుంది. దీని ఉచ్చారణ 'ఫ' లాగా చేయబడుతుంది.

|| ఇతి ||


గీతా పరివార్ వారి సాహిత్యమును అన్య స్థానములో ఉపయోగించుటకు పూర్వానుమతి తప్పనిసరిగా ఉండవలెను.